


T/AP/2024/0929/688/1180

# INB TIMES

తెలుగు దినపత్రిక

Telugu Daily News Paper







ప్రచురణ: , తెలంగాణ సంపుటి : 03 సంచిక : 33 ఎడిటర్ : జి.రాజేష్ సోమవారం 27 ఏప్రిల్ 2026 పేజీలు : 6 వెల రూ. 4.00

## క్రైస్తవ మతాన్ని పాటించేవారు ఎస్సీ హోదా కోల్పోతారు

- బాపట్ల జిల్లా రెవెన్యూ యంత్రాంగం నోటీసులు
- క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా ఉండదు
- అట్రాసిటీ వర్తించదు: హైకోర్టు
- తీర్పు సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం
- చర్యలపై ఇటీవల మరోసారి కోర్టు ఆరా

బాపట్ల, ఐఎన్‌బిటైమ్స్ క్రైస్తవ మతాన్ని పాటించేవారు ఎస్సీ హోదా కోల్పోతారని, వీరు పెట్టే అట్రాసిటీ కేసు కూడా చెల్లదని గతేడాది ఏప్రిల్ 30న రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చింది



2లో

## కాంగ్రెస్ పోవడం ఖాయం.. బీఆర్ఎస్ రావడం తథ్యం



2లో

- రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలనలో ఒరిగింది శూన్యం
- వెయ్యి రోజులైనా ఆరు గ్యారెంటీల అమలులో విఫలం
- కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కటింగ్‌లు చేయడం
- తప్ప రాష్ట్ర ప్రజలకు రేవంత్‌రెడ్డి చేసిందేమీ లేదు
- గుర్తింపు లేమితో రేవంత్.. అందుకే అడ్డదిడ్డం మాటలు
- సీఎం పేరు పలుకాలంటేనే ముఖం తిప్పుకొంటున్నరు
- ఎన్నికల ముందు దానకర్ణుడు.. ఇప్పుడు కుంభకర్ణుడు
- రేవంత్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం



2లో

## ట్రంప్ పాలనా తీరుపై అమెరికన్లు తీవ్ర ఆగ్రహం

- టంప్‌ను అభిశంసించాలి!..
- 55% అమెరికన్ల అభిప్రాయం
- తాజా సర్వేలో వెల్లడి

## రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కష్టాలపై రంగంలోకి సీఎం చంద్రబాబు

**ఆయిల్ కంపెనీల తీరుపై ముఖ్యమంత్రి అసహనం**



- నేటిలోగా పెట్రోల్, డీజిల్ సరఫరా పెంచాలి
- ఎక్కడా బ్లాక్‌లో అమ్మకాలు జరగకూడదు
- ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు రానీయొద్దు: సీఎం
- సమస్య పరిష్కారానికి టాస్క్‌ఫోర్స్, కంట్రోల్ రూమ్
- ఉన్నట్టుండి 'క్రెడిట్' విధానం మార్చేస్తే ఎలా?
- రాష్ట్రంలో 421 బంకులే మూతపడ్డాయి: అధికారులు

అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్** రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కష్టాలపై సీఎం చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగారు. ఆదివారం ఉదయం ముంబై నుంచి ఒకసారి, రాష్ట్రానికి చేరుకున్న తర్వాత తన క్యాంపు కార్యాలయం నుంచి మరోసారి సీఎస్ సాయిప్రసాద్, ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్‌లో వరుస సమీక్షలు నిర్వహించారు. డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా ఉండేలా చూడాలని.. ఇంధన సంక్షోభం తొలగిపోయి సాధారణ పరిస్థితులు నెలకొనేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, సోమవారం నాటికి ఎక్కడా పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వరి కోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దన్నారు. ఎక్కడా బ్లాక్‌లో పెట్రోలు, డీజిల్ అమ్మకాలు జరగడానికి వీల్లేదని చెప్పారు. రిటైలర్లకు క్రెడిట్ విషయంలో ఉన్నట్టుండి పాలసీ మార్చడం ఏంటని ఆయిల్ కంపెనీల ప్రతినిధులను నిలదీశారు. ప్రజలను, ప్రభుత్వాన్ని ఉద్దేశపూర్వకంగా

మిగతా 2లో

## ఎండ, వడగాడ్పుల తీవ్రతతో ఉక్కిరిబిక్కిరి

- మండిన రాయలసీమ, కోస్తా
- 198 మండలాల్లో 41డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు
- అనంతపురంలో 44.8, మార్కాపురం జిల్లా కంభంలో 44.7 డిగ్రీల ఉష్ణోగ్రత



అమరావతి, విశాఖపట్నం, **ఐఎన్‌బిటైమ్స్** : రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు ఎండ, వడగాడ్పుల తీవ్రతతో ఉక్కిరిబిక్కిరి అతు న్నాయి. రోజుల తరబడిగా వేడివాతావరణం నెలకొన దంతో ప్రజలు తారెత్తిపోతున్నారు. ఆదివారం ఉదయం నుంచే సూర్యుడి ప్రతాపానికి రాయలసీమ, కోస్తాలోని పలు ప్రాంతాలు నిప్పులకొలిమిలా మారాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. అనంతపురంలో 44.8, మార్కాపురం జిల్లా కంభంలో 44.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 16 జిల్లాల్లోని 198 మండలాల్లో 41డిగ్రీల పైన ఉష్ణోగ్రత నమోదైంది. వాయువ్య గాలులతో వడగాడ్పులు తీవ్రత కొనసాగిందని వాతావరణ నిపుణుడొకరు తెలిపారు. కాగా సోమవారం నుంచి 29 వరకు కోస్తా, రాయలసీమలో ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తా యని తెలిపారు. అల్లూరి, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, మార్కాపురం, కడప జిల్లాల్లోని 26 మండలాల్లో సోమవారం వడగాడ్పులు ప్రభావం ఉంటుందని అధికారులు తెలిపారు.

మిగతా 2లో

## మంత్రి వర్గ ఉప సంఘాల పని తీరుపై విమర్శలు

- రెండున్నరేళ్లలో 22 సబ్ కమిటీల ఏర్పాటు
- వాటిలో నివేదికలిచ్చింది నాలుగైదు కమిటీలే.. మిగతా విషయాల్లో ఇప్పటిదాకా ఏమీ తేల్చని పరిస్థితి
- కాలయాపన కోసమే ఈ తతంగమంటూ విమర్శలు.. అధికారులతోనూ కమిటీలు.. వాటి పనితీరు అంతంతే



హైదరాబాద్, **ఐఎన్‌బిటైమ్స్** సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు సంబంధించిన అంశాలు, క్లిష్టమైన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏర్పాటవుతున్న మంత్రి వర్గ ఉప సంఘాల పని తీరుపై విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఏదైనా అంశంపై లోతైన అధ్యయనం చేయాలని, సమగ్ర వివరాలతో నివేదిక తెప్పించుకోవాలని ప్రభుత్వం భావిస్తే.. మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాదాపు 22 ఉప సంఘాలు ఏర్పాటు కాగా.. వీటిలో చాలా

మిగతా 2లో

## జనగణనలో రాష్ట్రప్రజలందరూ భాగస్వాములు కావాల

- తమ వివరాలను నమోదు చేసుకోవాలి
- జనగణనతో అభివృద్ధి ఫలాలు అందరికీ చేరే అవకాశం: గవర్నర్ శుక్లా
- స్వీయ నమోదుతో ప్రారంభించిన గవర్నర్
- సీఎం రేవంత్‌రెడ్డి స్వీయ జనగణన
- అందరూ భాగస్వాములు కావాలని పిలుపు

- మిగతా 2లో పేజీలో



హైదరాబాద్/హైదరాబాద్**ఐఎన్‌బిటైమ్స్**
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణ న-2027 కార్యక్రమంలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. ఆదివారం ఆన్‌లైన్‌లో స్వీయ నమోదు ద్వారా తన వివరాలను నమోదు చేసి రాష్ట్రంలో జనగణన కార్యక్రమాన్ని గవర్నర్ అధికారికంగా ప్రారంభించారు. స్వీయ గణన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనాభా గణన అనేది ఒక కీలకమైన జాతీయ కార్యక్రమం అని, మన జనాభా, వారి సామాజిక ఆర్థిక స్థితిపై సమగ్రమైన చిత్రాన్ని అందిస్తుందని అన్నారు. అంతేకాకుండా జనగణన.. ప్రణాళిక, సుపరిపాలన, వనరుల

# ఇది అమెరికా రాజ్యాంగంపై దాడి..

## కాల్పుల ఘటనపై అధ్యక్షుడు ట్రంప్




అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో అత్యంత పటిష్ట భద్రత నడుమ జరిగిన కరస్పాండెంట్స్ డిన్నర్ మీట్ లో ఒక్కసారిగా తుపాకీ మోతలు మోగడం కలకలం రేపింది. ప్రముఖ జర్నలిస్టులు, సెలబ్రిటీలు, జాతీయ నాయకులు వందలాదిగా హాజరైన ఈ ప్రతిష్టాత్మక విందులో ఓ దుండగుడు కాల్పులకు తెగబడటం అందరినీ షాక్‌కు గురిచేసింది. ఈ అనూహ్య ఘటన నుంచి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో సహా ప్రముఖులందరూ సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై ట్రంప్ వైట్ హౌస్‌లో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. కాల్పుల ఘటనను అమెరికా రాజ్యాంగంపై జరిగిన దాడిగా ట్రంప్ అభివర్ణించారు. ఘటన గురించి ట్రంప్, ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ వివరాలను వెల్లడించారు. నిందితుడి వద్ద అనేక ఆయుధాలు ఉన్నాయని ట్రంప్ చెప్పగా.. ఘటనా స్థలంలో ఒక లాంగ్ గన్, తుపాకీ షెల్స్ లభ్యమైనట్లు కాష్ పటేల్ ధృవీకరించారు. అయితే నిందితుడి వద్ద ఉన్న ఆయుధాల గురించి మరిన్ని వివరాలు ప్రస్తుతం అందుబాటులో లేవని చెప్పారు. ఈ ఘటనపై ట్రంప్ స్పందిస్తూ తాను ఎంతో పదునైన ప్రసంగాన్ని సిద్ధం చేసుకున్నానని, కానీ ప్రస్తుత పరిస్థితులవల్ల తదుపరి కార్యక్రమంలో తన ప్రసంగం చాలా ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు .తాను ప్రసంగించడానికి సర్వసన్నద్ధంగా ఉన్నానని, కానీ భద్రతాకారణాల దృష్ట్యా వచ్చేసారి చాలా సాదాసీదాగా వ్యవహరిస్తానని ట్రంప్ చెప్పారు. ఈ విపత్కర పరిస్థితులు ఎదురైనప్పటికీ, భవిష్యత్తులో తాము ఒక గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన అన్నారు. వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ డిన్నర్ వేదికపైనే ఉండాలని తాను గట్టిగా ప్రయత్నించానని, కానీ భద్రతాబలగాల సూచన మేరకు వెనక్కి తగ్గాల్సి వచ్చిందని చెప్పారు. ఈ కాల్పుల ఘటన ప్రథమ మహిళ మెలానియా ట్రంప్‌ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. భద్రతా సిబ్బంది అత్యంత వేగంగా స్పందించిన తీరును ఆయన అభినందించారు.సీక్రెట్ సర్వీస్ అద్భుతంగా స్పందించిందని, కాల్పులు జరిపిన వ్యక్తిని సీక్రెట్ సర్వీస్‌కు చెందిన కొందరు అదుపులోకి తీసుకున్నారని ట్రంప్ వెల్లడించారు. ఘటనలో పారదర్శకత, స్పష్టత కోసం తాను విడుదల చేయమని ఆదేశించిన ఒక టేప్‌ను ఇప్పుడే అధికారులు విడుదల చేశారని తెలిపారు. త్వరలోనే కరస్పాండెంట్స్ డిన్నర్ మీట్‌ను తిరిగి నిర్వహిస్తామని చెప్పారు.

# రేవంత్ రెడ్డి హృదయం ఉన్న మనిషా..

### కవిత వ్యాఖ్యలపై బాల్క సుమన్ కౌంటర్



ప్రజాస్వామ్య దేశంలో పార్టీలు పెట్టుకునే హక్కు ఎవరికైనా ఉందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. గతంలో పార్టీ పెట్టిన ఆల నరేంద్ర, నాగం జనార్దన్ రెడ్డి, దేవేందర్ గౌడ్, విజయశాంతి, షర్మిల పరిస్థితి ఏమిటో ప్రజలకు తెలుసని అన్నారు. కొత్త పార్టీ పెట్టిన కవిత ప్రతిపక్షాలపై అడ్డగోలు వ్యాఖ్యలు చేయడం దారుణమని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్‌ను ప్రశ్నించాలి కానీ.. ప్రతిపక్షాన్ని తిట్టడమేంటని మండిపడ్డారు. దీన్ని బట్టే ఆమె ఎవరికోసం పార్టీ పెట్టారో అర్థమవుతుందని చెప్పారు.

కేసీఆర్‌ను మరమనిషి అని కవిత అనడం బాధాకరమని అన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. సంక్షేమం అందించిన వ్యక్తి మరమనిషి అవుతారా అని నిలదీశారు. 70 లక్షల రైతులకు రూ.73వేల కోట్ల రైతుబంధు ఇచ్చినందుకు కేసీఆర్ మర మనిషా అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఎగ్గొట్టిన రేవంత్ హృదయం ఉన్న మనిషా అని మండిపడ్డారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన కేసీఆర్‌ను విమర్శించే అర్హత కవితకు లేదని స్పష్టం చేశారు.

సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేసిన వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని బాల్క సుమన్ డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ చెన్నూరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు.

# మహిళా రిజర్వేషన్‌ను అడ్డుకోవడం సిగ్గుచేటు

### ఎంపీ రఘునందన్ రావు




ఆదిలాబాద్: మహిళా రిజర్వేషన్, డిలిమిటేషన్ బిల్లులను అడ్డుకున్నామని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. అవగాహన లేకపోవడం వల్లే మహిళలకు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. ఈ విషయానికి సంబంధించి రాబోయే రోజుల్లో ప్రతిపక్షాలు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అమలు అయ్యేలా బీజేపీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

# ఇంధన సరఫరాలో ప్రజలకు వాస్తవాలు చెప్పండి

### మంత్రి నాదెండ్ల



అమరావతి, ఏప్రిల్ 26: రాష్ట్రంలో ఇంధన కొరత లేదని ఈ విషయాన్ని గమనించాలని వాహనదారులకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. రాష్ట్రంలో ఒక్కసారిగా పెరిగిన అమ్మకాలతో ఇబ్బంది ఏర్పడిందన్నారు. ఆ కారణంతోనే డీజిల్, పెట్రోల్ కొరత అంటూ ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇంధన సరఫరా పరిస్థితిపై ఆదివారం అమరావతిలో ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంధన సరఫరా వాస్తవ సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ యాక్టివ్‌గా పని చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. రైతులతోపాటు అత్యవసర సేవలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని వారిని కోరారు. పోలీస్ శాఖతో సమన్వయం అవసరమని ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులకు సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# ట్రంప్‌పై కాల్పులు జరిపిన నిందితుడు ఉన్నత విద్యావంతుడే.. కానీ..!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న వైట్‌హైస్ కరస్పాండెంట్స్ డిన్నర్ మీట్‌లో కాల్పులకు పాల్పడిన నిందితుడు ఒక ఉన్నత విద్యావంతుడిగా వెల్లడైంది. అతడిని దర్యాప్తు బృందాలు 31 ఏళ్ల కోలో టామోస్ అలెన్ గా గుర్తించాయి. కాలిఫోర్నియా లోని లాస్ ఏంజెలెస్ శివార్లలో ఉన్న టోరెన్స్ ప్రాంత వాసిగా గుర్తించారు. అతడి లింక్డ్ఇన్ ప్రొఫైల్ ప్రకారం కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి 2017లో మెకానికల్ ఇంజినీరింగ్ డిగ్రీ (జుఅస్త్రఱఅవవతీఱఅస్త్ర ఱవస్త్రతీవవ) పూర్తి చేశాడు.థామస్ అలెన్ 2017లో కాల్టెక్‌లో విద్యార్థిగా ఉన్నప్పుడే వీల్‌ఛైర్స్‌కు ఎమర్జెన్సీ బ్రేక్‌ను ప్రయోగాత్మకంగా రూపొందించాడు. ఈ అంశం గురించి స్థానిక పత్రికలో కథనం కూడా వెలువడింది. ఆ తర్వాత కాలిఫోర్నియా స్టేట్ యూనివర్శిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ పూర్తిశాడు. 2018లో ఓ వీడియోగేమ్‌ను కూడా తయారు చేసి ట్రేడ్‌మార్క్ కోసం రిజిస్టర్ చేసుకొన్నాడు. ఇటీవల 'ఫస్టలా ' పేరిట మరో గేమ్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు లింక్డిన్‌లో వెల్లడించాడు. 2014లో జెట్ ప్రొపెల్షన్ ల్యాబ్‌లో నాసా నిర్వహించిన ఫెలోషిప్ ప్రోగ్రామ్‌లో కూడా అతడు పాల్గొన్నాడు.ప్రస్తుతం టెస్ట్ ప్రిపరేషన్ ట్యూటరింగ్ కంపెనీ సీ2 ఎడ్యూకేషన్‌లో టీచర్‌గా పనిచేస్తున్నట్లు ప్రొఫైల్‌లో ఉంది. డిసెంబర్ 2024లో టీచర్ ఆఫ్ ది మంత్‌గా కూడా ఎంపికయ్యాడు. ఇక రాజకీయ నేపథ్యం చూస్తే.. డెమోక్రటిక్ పార్టీకి సానుభూతిపరుడిగా తెలుస్తోంది. కమలా హ్యారిస్ అధ్యక్ష ప్రచారానికి 25 డాలర్లు విరాళం కూడా ఇచ్చినట్లు ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ రికార్డులు చెబుతున్నాయి.

# బాధితురాలే అసలు దొంగ..

### హెచ్‌ఆర్సీ ఎదుట ఆత్మాహత్యాయత్నం కేసులో ట్విస్ట్!



హైదరాబాద్ గాంధీనగర్ పోలీసులు వేధిస్తున్నారని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయం ముందు పనిమనిషి శ్రావణి ఆత్మహత్యకు యత్నించిన కేసులో కీలక ట్విస్ట్ నెలకొంది. దొంగతనం చేసి దొరికిపోతాననే ఉద్దేశ్యంతోనే శ్రావణి సూసైడ్ డ్రామా ఆడినట్లుగా పోలీసులు గుర్తించార

కవాడిగూడకు చెందిన వేముల శ్రావణి ఓ అపార్ట్‌మెంట్‌లో ఐదేళ్లుగా పనిచేస్తోంది. ఆ అపార్ట్‌మెంట్‌లోని ఒక ఫ్లాట్‌లో హౌస్ కీపింగ్ చేస్తూ ఫిబ్రవరి, మార్చి నెలల్లో విడతల వారీగా డైమండ్ రింగ్, బంగారు గొలుసు సహా 3.5 తులాల బంగారాన్ని దొంగిలించింది. మరో ఫ్లాట్‌లో 4.25 తులాల మంగళసూత్రం ఎత్తుకెళ్లింది. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు పనిమనిషి శ్రావణిపై అనుమానం వ్యక్తం చేశారు. ఆమెను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించారు.ఈ క్రమంలో దొరికిపోతాననే భయంతో శ్రావణి ఆత్మహత్య డ్రామాకు తెరలేపింది. నాంపల్లిలోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయం ఎదుట పెట్రోలు పోసుకుని ఆత్మహత్యకు యత్నించినట్లుగా నటించింది. అది కాస్త సంచలనంగా మారడంతో మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ సుమోటోగా తీసుకుని విచారణకు ఆదేశించారు. దీనిపై సవివరమైన నివేదిక సమర్పించాలని పోలీసులకు సూచించారు.దీంతో రంగంలోకి దిగిన పోలీసులు శ్రావణి, ఆమె భర్త చంద్రకాంత్‌పై పోలీసులు నిఘా పెట్టారు.శ్రావణి దంపతులే దొంగతనం చేసినట్లుగా గుర్తించారు. దోమలగూడలోని ఓ బంగారు దుకాణంలో దశలవారీగా బంగారం విక్రయించినట్లుగా పోలీసులు నిర్ధారించారు.

# పెళ్లిళ్లు, పేరంటాలకు వెళ్తుంటే ఎలా..



మంత్రులు, సీఎంల కాన్వాయ్‌లు వస్తుంటే ఆయా మార్గాల్లో ట్రాఫిక్‌ను నిలిపేయడం సర్వసాధారణంగా జరిగేదే. అయితే సీఎం వస్తున్నాడన్న కారణంతో పదే పదే రోడ్లపై పడిగాపులు కాసేలా చేస్తే.. అది కూడా మండుటెండలో వాహనదారులను ట్రాఫిక్‌లో నిలిపేస్తే ఎలా ఉంటుంది. సీఎం రాకతో ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుని వాహనదారులు ఆగ్రహావేశాలను లోనయ్యారు.ఈ ఘటన ఆదివారం ఉదయం ఔటర్ రింగ్ రోడ్డు పుప్పాలగూడ టోల్ గేట్ సమీపంలో చోటుచేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి వివాహాది కార్యక్రమాలకు వస్తున్నాడని గంటకు పైగా వాహనాలను నిలిపివేశారని ప్రజలు మండిపడుతున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి తరచూ నార్సింగి, గచ్చిబౌలి, జన్వాడ తదితర ప్రాంతాలలోని కన్వెన్షన్ సెంటర్లకు జరుగుతున్న పెళ్లిళ్లకు, ఇతర చిన్నపాటి కార్యక్రమాలకు కూడా ఔటర్ రింగ్ మార్గం గుండా వెళ్తుండడంతో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీంతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు రేవంత్ రెడ్డి తీరును ఖండిస్తూ ఔటర్ రింగ్ రోడ్డుపై హారన్లు కొట్టి నిరసన తెలిపారు.ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన ప్రజాప్రతినిధి నిత్యం పెళ్లిళ్లకు, పేరంటాలకు వెళ్తుంటే పోలీసులు వాహనాలను గంటలు గంటలు ఆపుతున్నారని వాహనదారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పనులలో బయటకు వెళ్లే వారి పరిస్థితి దయనీయంగా మారిందని ప్రయాణికులు మండిపడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఓ వైపు నా కోసం ట్రాఫిక్ ఆపొద్దు అంటూ అబద్ధపు ప్రకటనలు ఇస్తూనే.. మరోవైపు తరచూ ఇలా ట్రాఫిక్‌ను ఆగిపోయేలా చేస్తూ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్నాడంటూ వాపోతున్నారు.

# కొటియాలో ఇద్దరి గిరిజనుల అరెస్టు..

జనగణనకు సహకరించలేదని కొటియాలో ఇద్దరు గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్టు చేశారు. వారిని అరెస్టు చేయడంపై ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆగ్రహించారు. కొటియా గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్టు చేస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు.

పార్వతీపురం మన్యం: జనగణనకు సహకరించలేదని కొటియాలో ఇద్దరు గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్టు చేశారు. వారిని అరెస్టు చేయడంపై ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆగ్రహించారు. కొటియా గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్టు చేస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ఏపీలో మీ దౌర్జన్యం ఏంటని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని మంత్రి ప్రశ్నించారు. ఆ ప్రాంతం ఏపీకి చెందినదే అని స్పష్టం చేశారు. తమ భూభాగంలో మీ పెత్తనం ఏంటని ఒడిశా పోలీసులను మంత్రి నిలదీశారు. అరెస్టు చేసిన ఇద్దరినీ వెంటనే విడుదల చేయాలని మంత్రి సంధ్యారాణి డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల మధ్య కొటియా ప్రాంతం దశాబ్దాలుగా వివాదాస్పదంగా ఉంది. ఏపీలోని విజయనగరం, ఒడిశాలోని కోరాపుట్ జిల్లాల మధ్య ఈ ప్రాంతం ఉంది. ఇక్కడ ఉన్న 21 గ్రామాలను కొటియా గ్రామాలుగా పిలుస్తుంటారు. అయితే, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలుగా ఏర్పడిన సమయంలో ఈ గ్రామాలను ఏ రాష్ట్రంలోనూ కలపలేదు. దీంతో ఇరు రాష్ట్రాల మధ్య వివాదం తలెత్తింది. ఆ ప్రాంతం తమదంటే తమదంటూ వాదించాయి.ఈ సమస్యపై 1968లో రెండు రాష్ట్రాలు సుప్రీంకోర్టుకు వెళ్లాయి. ఏళ్ల తరబడి విచారణ అనంతరం ఈ పంచాయితీని పార్లమెంట్‌లో పరిష్కరించుకోవాలని 2006లో ధర్మాసనం తీర్పునిచ్చింది. అయితే, నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదు.



# విశాల్‌కి జోడీగా..



తమిళ అగ్రహీరో విశాల్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మకుటం'. సూపర్‌గుడ్ ఫిల్మ్స్ పతాకంపై 99వ సినిమాగా ఆర్బీ చౌదరి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నది. అంజలి ఇందులో విశాల్‌కి జోడీగా నటిస్తున్నది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. అంజలి, విశాల్ కలిసి ఓ కాన్సెప్ట్ వీడియోని విడుదల చేశారు. అంజలికి కథ చెప్పేందుకు ఒక దర్శకుడిగా విశాల్ వెళ్లడంతో ఈ వీడియో మొదలైంది.

వీడియోలో ఇద్దరి సంభాషణ సెటైర్లతో ఫన్‌గా సాగింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నదని మేకర్స్ తెలిపారు. విశాల్ హీరోగా నటిస్తూ కథ, కథనం, దర్శకత్వం బాధ్యతల్ని కూడా నిర్వర్తిస్తున్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది

# లెజెండరీ సింగర్ బయోపిక్‌లో?



ప్రస్తుతం రుక్మిణీ వసంత్‌కి మహర్దశ నడుస్తున్నది. పానిండియా బ్లాక్‌బస్టర్ 'కాంతార 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నది ఈ కన్నడ కస్తూరి. ప్రస్తుతం 'ఎన్టీఆర్‌నీల్' చిత్రంలో కథానాయికగా నటిస్తూ బిజీగా ఉన్నది. తాజా సమాచారం ప్రకారం ఈ అందాలభామకు మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఇన్‌సైడ్ టాక్. వివరాల్లోకెళ్తే.. మహాగాయని ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్ తెరకెక్కించేందుకు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి సన్నాహాలు చేసుకుంటున్న విషయం విదితమే. జఊసవశీ ఇందులో సుబ్బులక్ష్మి పాత్రను సాయిపల్లవి పోషిస్తున్నదని వార్తలు కూడా వచ్చాయి. అయితే.. తాజా సమాచారం ప్రకారం సాయిపల్లవి స్థానాన్ని రుక్మిణీవసంత్ రీప్లేస్ చేసిందట. సూపర్‌స్టార్‌డమ్ ఉన్న సాయిపల్లవి కంటే, ఎలాంటి ఇమేజ్ లేని రుక్మిణీ వసంత్ అయితే.. ఆ పాత్రకు సరైన న్యాయం జరుగుతుందని దర్శకుడు గౌతమ్ తిన్ననూరి భావించారట. అందుకే.. ఆ పాత్ర కోసం ఇటీవలే రుక్మిణీ వసంత్‌ని ఆయన కలిసినట్టు తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌పై అధికారికంగా క్లారిటీ ఇంకా రావాల్సివుంది

# రామ్ చరణ్ 'పెద్ది' రిలీజ్ డేట్ ఫిక్స్ ..

## లీక్ చేసిన బుచ్చిబాబు

। టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది'.. ఈ మూవీ రిలీజ్ డేట్ కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న అభిమానులకు ఎట్టకేలకు గుడ్ న్యూస్ అందింది. పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమాకు సంబంధించి తాజా రిలీజ్ డేట్‌ను దర్శకుడు బుచ్చిబాబు సాన అధికారికంగా ప్రకటించారు. జూన్ 25న ఈ చిత్రం థియేటర్లలోకి రానుందని వెల్లడించారు. ఈ ప్రకటన తమిళ హీరో ధనుష్ నటించిన 'కర' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో జరిగింది. ఈ వేడుకకు హాజరైన బుచ్చిబాబు సాన, యాంకర్ సుమ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ 'పెద్ది' రిలీజ్ డేట్‌ను రివీల్ చేశారు. దీంతో ఈ మూవీపై ఉన్న అనుమానాలకు తెరపడింది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న 'పెద్ది' ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ ఈవెంట్‌లో మాట్లాడిన బుచ్చిబాబు, తాను నేరుగా షూటింగ్ స్పాట్ నుంచే వచ్చానని తెలిపారు. ప్రస్తుతం సినిమాలో స్పెషల్ ఐటెం సాంగ్ షూటింగ్ జరుగుతోందని, దాంతో మొత్తం షూటింగ్ పూర్తవుతుందని చెప్పారు. ఈ పాటలో రామ్ చరణ్‌తో పాటు శృతి హాసన్ కనిపించనుందని సమాచారం. ఈ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే, ఈ చిత్రంలో హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటిస్తున్నారు. ఆమె పాత్ర కూడా సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని టాక్ వినిపిస్తోంది. గ్రామీణ నేపథ్యంలో స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా భారీ అంచనాలను సొంతం చేసుకుంది.





# సైలెంట్‌గా పెళ్లి పీటలెక్కిన మెహ్రీన్ పిర్జాదా..

టాలీవుడ్ ప్రముఖ హీరోయిన్ మెహ్రీన్ పిర్జాదా జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. గత కొంతకాలంగా తన వ్యక్తిగత జీవితాన్ని గోప్యంగా ఉంచిన ఈ అందాల నటి, ఏప్రిల్ 26న అర్ష్ ఔలఖ్‌ను వివాహం చేసుకున్నట్లు స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ వార్తతో పాటు ఆమె షేర్ చేసిన పెళ్లి ఫోటోలు ఒక్కసారిగా నెట్టింట వైరల్‌గా మారాయి. పెళ్లి ఫోటోలలో మెహ్రీన్ లేత గులాబీ రంగు వెడ్డింగ్ లెహంగాలో సంప్రదాయ ఆభరణాలు ధరించి ఎంతో అందంగా కనిపించారు. అదే రంగులో షేర్వాణీ ధరించిన వరుడు అర్ష్ ఔలఖ్‌తో కలిసి ఆమె ఎంతో ఆనందంగా, సంతోషంగా కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. చిరునవ్వులు చిందిస్తున్న ఈ జంట ఫోటోలు సోషల్ మీడియాలో భారీగా షేర్ అవుతున్నాయి. తెలుగు సినీ పరిశ్రమలో 'ఎఫ్2', 'రాజా ది గ్రేట్' వంటి హిట్ సినిమాల ద్వారా మెహ్రీన్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తన అందం, నటనతో ప్రేక్షకులను అలరించిన ఆమె తమిళం, హిందీ చిత్రాల్లో కూడా నటించి పాన్ ఇండియా స్థాయిలో అభిమానులను సంపాదించుకున్నారు. ఈ ప్రయాణంలో ఆమెకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ కూడా ఏర్పడింది. కెరీర్ పరంగా బిజీగా ఉన్న సమయంలోనే మెహ్రీన్ తన జీవిత భాగస్వామిగా అర్ష్ ఔలఖ్‌ను ఎంచుకోవడం విశేషంగా మారింది. తన సోషల్ మీడియా పోస్టులో ఏప్రిల్ 26 తేదీని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఈ సంతోషకరమైన వార్తను అభిమానులతో పంచుకున్నారు.

# ధనుష్ ఫ్యాన్స్ గర్ల్ మూమెట్ వైరల్.. మోకాళ్ల మీద కూర్చొని..



ధనుష్ హీరోగా నటించిన 'కర' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏప్రిల్ 26న హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సినిమా యూనిట్ మొత్తం హాజరై సందడి చేసింది. అభిమానులు భారీగా తరలివచ్చి ఈవెంట్‌ను విజయవంతం చేశారు. ఈవెంట్ ముగిసిన తర్వాత ధనుష్ వెళ్లిపోతుం డగా, ఒక మహిళా అభిమాని అతన్ని కలిసేందుకు స్టేజ్‌పైకి చేరుకుంది. తెలిసిన వారి సహాయంతో ఆమె ధనుష్‌ను దగ్గరగా కలిసే అవకాశం లభించింది. అయితే అతన్ని చూసిన వెంటనే ఆమె భావోద్వేగానికి లోనై మోకాళ్లపై కూర్చొని నమస్కారం చేసింది. ధనుష్ వెంటనే ఆమెను పైకి లేపడానికి ప్రయత్నించినా, ఆ అభిమాని మళ్లీ మోకాళ్లపై కూర్చొని తన అభిమానాన్ని వ్యక్తం చేసింది. దీంతో ధనుష్ కొద్దిసేపు అసౌకర్యంగా ఫీల్ అయినప్పటికీ, చివరికి ఆమెను పైకి లేపి మాట్లాడి, ఆమెతో ఫోటో కూడా దిగారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. 'ఫ్యాన్ గర్ల్ మూమెంట్' అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కొందరు అభిమానుల ప్రేమకు ఇది ఉదాహరణ అని చెప్పగా, మరికొందరు ఇలాంటి చర్యలు అవసరం లేదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా, ఈ ఘటన మరోసారి అభిమానుల భావోద్వేగం ఎంత బలంగా ఉంటుందో చూపించింది.